ప్రారంభానికి సిద్ధంగా బనానా ప్రాసెసింగ్ యూనిట్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న బనానా ప్రాసెసింగ్ ప్రారంభానికి సిద్ధమవుతోందని ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ హార్టికల్చర్ ఆఫీసర్ జి. అజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బనానా ప్రాసెసింగ్ యూనిట్ ను రైతు సంఘం అయినటువంటి పులివెందుల హార్టికల్చర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ స్వయంగా నడుపుకొంటూ వారు పండించే పంటలకు మంచి ధరలు ఎలా సంపాదించుకోవాలో సూచనలు ఇచ్చామన్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ లో డ్రయిడ్ హనీ బనానా , బనానపౌడర్, బనానా స్టెమ్ జ్యూస్, బనానా ఫైబర్ బేస్డ్ ప్రొడక్ట్స్ తయారుచేసుకునే మెషినరీ అలాగే మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ ప్రాసెసింగ్ యూనిట్ మొత్తం ఖర్చు రూ4 కోట్లు అవుతుందన్నారు. అలాగే ఆ ఖర్చు మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ అనిల్ కుమార్, సునిల్ బాబు, స్టేట్ కో ఆర్డినేటర్, రైతు సంఘ ప్రతినిధులు బలరామి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మంత్రి అంజద్‌బాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత ప్రభుత్వం ఫాతిమా కాలేజ్ విద్యార్థులకు అన్యాయం చేశారని మాట్లాడటం సిగ్గుగా అనిపించడం లేదా అంజద్ బాష అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. అధికార మదంతో ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదన్నారు. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. ఫాతిమా కాలేజ్ విద్యార్థులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీ అని అలాగే టీడీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు అండగా ఉన్నామన్నారు. 2018లో సీటు కోల్పోయిన విద్యార్థులకు వారికి అండగా 13 కోట్ల జి.ఓ ఇచ్చిన విషయం మర్చిపోయావా అని ప్రశ్నించారు. కాలేజ్‌లో సిట్ కోల్పోయిన ఏ విద్యార్థిని కదిలించిన నా పేరే చెపుతారన్నారు. నా సొంత ఖర్చులతో విద్యార్థులకు ఢిల్లీ తీసుకెళ్లి వారి సమస్యను కేంద్ర మంత్రి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. 2018లో సీటు కోల్పోయిన విద్యార్థులకు గత ముఖ్యమంత్రి చంద్రబాబు దగ్గరకు తీసుకెళ్లి ఒప్పించింది నేనే అని తెపారు. విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నుంచి ఫీజులు చెల్లించారని తెలిపారు. నువ్వు అధికారంలో ఉన్నావని నిన్ను అతిథిగా పిలిచారు అంతే తప్ప నీ గొప్ప ఏమి లేదన్నారు. మంత్రి అంజద్‌బాష గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు ఈ ఫాతిమా కాలేజ్ విద్యార్థులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన ఫీజ్ రియంబర్స్‌మెంట్ జగన్ ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లకు ఇప్పుడు జమ చేశామని గొప్పలు చెప్పుకుంటున్నామని ఎద్దేవా చేశారు. మైనారిటీ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేసిన మంత్రి అంజద్‌బాష అని దుయ్యపట్టారు. ఇప్పటికైనా రిబ్బన్ కటింగ్‌లు, ఓపెనింగ్‌లు మాని ప్రజలకు వాస్తవాలను చెప్పాలన్నారు. నిన్ను ఎందుకు గెలిపించామా అని కడప నియోజకవర్గంలో మైనారిటీ ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు.

ఉపముఖ్యమంత్రికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

వైసీపీ సిటీ సెక్రటరీ బక్కా శ్యామ్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషాను ఎంఆర్‌పీఎస్ నాయకులు రాజా అనే వ్యక్తి దుర్భాషలాడడం, అంజాద్‌బాషా తనకు క్షమాపణ చెప్పాలనడం శోచనీయమని వైసీపీ సిటీ సెక్రటరీ బక్కా శ్యామ్ ఖండించారు. శనివారం స్థానిక మాసాపేటలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో దళితులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ వైసీపీ అన్నారు. మంత్రి వర్గంలో గాని నామినేటెడ్ పదవుల్లో ఎస్సీలకు సముచిత స్థానం కల్పించారన్నారు. ఈ జిల్లాలో ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఎలాంటి వారు అందరికీ తెలుసన్నారు. ఎంతో సౌమ్యుడు, మృదుస్వభావి, దళిత బాంధవుడు, ప్రతి ఒక్కరినీ గౌరవించే వక్తి అని అంజద్‌భాషను ఇలా దుర్భాషలాడడం బాధాకరమన్నారు. ఈ జిల్లాలో 4197 పెన్షన్లు తీశారని చెప్పడం పెద్ద అబద్దమన్నారు. ప్రతి ఏడాది ఒకసారి ఆడిట్ చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొందరికి నోటీసులు ఇవ్వడం జరిగిందని కానీ ఏ ఒక్కరికీ పెన్షన్‌ను నిలుపుదల చేయలేదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం, నిందలు వేయడం సబబు కాదన్నారు. ఎంఆర్‌పీఎస్ రాజా తన తప్పు ఒప్పుకొని మా దళితుల పక్షపాతి అయినా రాష్ట్ర మంత్రి అంజాద్‌బాషాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో దళితులమంతా కలసి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంచుపాటి బాబు, మంచాల నరసింహ, త్యాగి యువసేన పాల్గొన్నారు.

11న కాంగ్రెస్ జిల్లా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జనవరి 11వ తేదీ బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం జరుగునుందని, ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు హాజరుకానున్నారని జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి లు జనవరి 11న రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్ర రాజు, ఏఐసీసీ సెక్రెటరీ సిడి మేయ్యప్పన్, పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు మధు, హాజరుకానున్నారని తెలిపారు.కడప జిల్లాకు సంబంధించి నేతలతో విస్తృతస్థాయిలో సమావేశం నిర్వహిస్తారని, నియోజకవర్గాల వారీగా సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి కడప జిల్లాలోని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, జిల్లా నేతలు, నగర నేతలు, అన్ని మండలాలకు సంబంధించిన నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగాలకు సంబంధించిన వారు, సేవాదళ్, ఎన్ఎస్‌యుఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కార్మిక విభాగం, కిసాన్ సెల్, హ్యూమన్ రైట్స్ విభాగం, న్యాయవిభాగం, ఇలా అన్ని రకాల విభాగాలకు చెందిన వారు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, నగర ఉపాధ్యక్షుడు మధు రెడ్డి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆనంద్, బీసీ నేత కణతల ప్రసాద్, జిల్లా కార్యదర్శి సూర్యుడు పాల్గొన్నారు.

ప్రతి నెలా జీతాలు అడుక్కోవాలా: యుటిఎఫ్

విశాలాంధ్ర-బద్వేల్ : ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతినెలా ప్రభుత్వం నుండి జీతాలు అడుక్కోవాలా అంటూ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. శనివారం ఉదయం బద్వేల్ లోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు నెలంతా చేసిన పనికి ఒకటో తేదీ ప్రభుత్వం జీతాలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రతి నెలా ఉద్యోగ, ఉపాధ్యాయులు జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. చేసిన పనికి కూలి ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతి నెల జీతాల కోసం ప్రభుత్వాన్ని అడుక్కోవాలనుకోవడం జగన్మోహన్ రెడ్డి సర్కార్ కే చెల్లిందన్నారు. ఒకటో తేదీ జీతాలు ఇవ్వకపోవడం వల్ల బ్యాంకులలో రుణాలు తీసుకున్న ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నెలలో మొదటి వారం ముగిసినా ఇంకా 50 శాతం మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు. దీనివల్ల ముఖ్యంగా పెన్షనర్లు వైద్య ఖర్చులకు, మందుల కొనుగోలుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్ష సాధింపులు మానుకొని ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు టి.శివప్రసాద్, జిల్లా కౌన్సిలర్ సభ్యులు పి.చక్రపాణి, ఎన్.సురేష్ రవి కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కరించడంలో వైకాపా వైఫల్యం

విశాలాంధ్ర-బద్వేల్ : మూడున్నర సంవత్సరాల వైకాపా ప్రభుత్వంలో ప్రజలు అనేక రకాల సమస్యలతో సతమవుతమవుతున్నారని, వాటిని పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని బద్వేలు పట్టణ తెదేపా అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బద్వేలు మున్సిపాలిటీ 10 వ వార్డు రాధాకృష్ణనగర్‌లో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యల మీద పెద్ద ఎత్తున వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెంగళరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో వైకాపా నాయకులు ఇచ్చిన ఉక దంపుడు హామీలకు ప్రజలు నమ్మి ఒక్క అవకాశం ఇచ్చారని,కానీ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైకాపా ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన విమర్శించారని శివాలయానికి వెళ్లే దారి వైకాపా నాయకుల నిర్లక్ష్యానికి గురై ఇంతవరకు సీసీ రోడ్డు వేయలేదని,పురపాలిక అధికారులు వెంటనే స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అంగన్‌వాడి సూపర్‌వైజర్ చంద్రకళా పేర్కొన్నారు. ఇందులో భాగంగానే బ్రహ్మంగారి మఠం మండలంలోని సోమిరెడ్డిపల్లె మెయిన్ ఎస్సీ రిజర్వేషన్, ఆయా పోస్టులు, చౌదరవారిపల్లె-ఓసీ, ముద్దిరెడ్డిపల్లె ఆయా-బీసీ క్యాటగిరీలకు ఉంటాయని అన్నారు. ఈ ధరఖాస్తు జిల్లా కలెక్టర్ విజయరామ రాజు ఆదేశాల మేరకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ యం.యస్ ఆదేశాల మేరకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈనెల 11వ తేది లోపల ధరఖాస్తు ఆయా ప్రాజెక్టు పరిధిలోని కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అంగన్వాడి కార్యకర్తలుగా పనిచేసే వారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. అంగన్‌వాడి సహాయకులు 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఇంటర్వ్యూలు 12వ తేదిన నిర్వహిస్తామన్నారు.

నేడు హైవే బ్రిడ్జికి ఎంపీ భూమిపూజ

ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రామేశ్వరం ఆర్టీపీపీ కి వెళ్లే హైవే బ్రిడ్జికి ఆదివారం ఉదయం 11గంటలకు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్ రెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక మున్సిపల్ చైర్మెన్ ఛాంబర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని గుర్తుచేశారు. కూరగాయల మార్కెట్లు, ఆర్టీసి బస్టాండు, గాంధీ పార్కు అభివృద్ధితో పాటు ప్రజలకు కావాల్సిన మౌళిక వసతులైన రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆర్టీపీపీ-రామేశ్వరం హైవే బ్రిడ్జి పనులను రూ.53కోట్లతో చేపడుతున్నామని, ఈ పనులను ప్రారంభించేందుకు ఆదివారం కడప ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రొద్దుటూరుకు వస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి పూర్తి అయితే ఆర్టీపీపీకి వెళ్లే వారు అలాగే ముద్దనూరు, పులివెందుల, బెంగుళూరు వెళ్లేందుకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ముఖ్యంగా సోములవారిపల్లె పంచాయతీలోని జగనన్నా కాలనీ వాసులకు ఈ మార్గం ఎంతో ఉపయోగం అన్నారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చేతులమీదుగా రామేశ్వరం-ఆర్టీపీపీ బ్రిడ్జి భూమిపూజ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బంగారురెడ్డి, భీమునిపల్లె నాగరాజు, 12వ వార్డు ఇంచార్జ్ షేక్ దర్గా మహమ్మద్ హనీఫ్, కౌన్సిలర్లు ఇర్ఫాన్ బాష, కమాల్, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

వంద రోజుల సంబరాలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకి కేకు కట్ చేయించి మెమొంటో ప్రధానం చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వంపై విశ్వాసంతో విధేయతతో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందజేశామన్నారు. లబ్ధిదారులు ఏ ఒక్కరు నష్టపోకుండా నిజమైన లబ్ధిదారుడు ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమాన్ని అందజేశామని అటువంటి ప్రభుత్వం ఏదైనా ఉందంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒకటే అని దీనికి రథసారథుడైన వైయస్ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సలహాదారులు నాగార్జున రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీ.బాషా, యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి, కల్వకుర్తి రమణ, వైస్ ఎంపీపీ చిన్న రాజశేఖర్, హబీబ్, సుబ్బయ్య, తులసి, సురేష్, కొండయ్య, సుధాకర్, బాలుడు, ఎంపీడీవో నూర్జహాన్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

లోకకల్యాణం కోసం సుదర్శన హెూమం

విశాలాంధ్ర-వేంపల్లె: లోక కల్యాణార్థం సుదర్శన హెూమం నిర్వహించినట్లు దశరథ మహారాజు ట్రస్టు నిర్వాహకులు దశరథ వెల్లడించారు. చక్రాయపేట మండలం రాయచోటి-వేంపల్లె మార్గంలో దేవరగుట్టపల్లి-నాగులగుట్టపల్లె గ్రామాల మధ్య వెలసిన పురాతనకాలం నాటి దశరథ మహారాజు ఆలయంలో శనివారం సుదర్శన హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ శ్రీరామచంద్రుని తల్లిదండ్రులైన కౌసల్య సుమిత్ర కైకేయి సమేత దశరథ మహారాజు స్వామి దేవస్థానం భారతదేశంలో ఎక్కడ లేదన్నారు. చివరకు అయోధ్యలో కూడా లేదని వెల్లడించారు. ఈ దేవస్థానం త్రేతాయుగంలో నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోందన్నారు. సంతానంలేని దంపతులు స్వామి చెంత చేరిన వారికి బిడ్డలు పుడతారని, అలాగే పెళ్లికాని వారికి వివాహాలు అవుతాయని అదే విధంగా భక్తులు కోరిన కోరికలు తీరుస్తారనే నమ్మకం ప్రజల్లో వేళ్లానుకుని ఉందన్నారు. లోక కల్యాణార్థం కోసం సుదర్శన హెూమం శనివారం ఉదయం 10-33 గంటలకు సుదర్శన హెూమం ప్రారంభించామన్నారు. మధ్యాహ్నం అన్నప్రసాదం ఏర్పాటు చేశారు హెూమం సహకరించిన దాత కడపకు చెందిన కందుల రాజేశ్వరమ్మ అన్న దాత దాసరి సురేష్ సానిపాయలకు దశరథ అభినందనలు తెలిపారు. దశరథ మహారాజు ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోము రామసుబ్బయ్య . దేవస్థానం అర్చకులు ఆసూరి రాఘవేంద్ర శర్మ, భక్తులు పాల్గొన్నారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలోని అన్వర్ థియేటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. మానవ సేవయే మాధవ సేవ అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నారు. ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలన్నారు. పట్టణంలో ఎంతో మంది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రతి మనిషి మానవత్వంతో ముందుకు నడవాలన్నారు. నెలకు 4సార్లు అన్నదాన కార్యక్రమం చేస్తున్నా తనకు ఎంతో తృప్తి ఇస్తుందన్నారు. పేదలు కడుపు నింపడమే తన జన్మకు సార్థకత అన్నారు. ఈ కార్యక్రమంలో చాడం రవి, చల్లా రవి, రమణ, ప్రసాదు, రాయల్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో గృహాలు అద్దెలు పెంచడం శోచనీయం: టీడీపీ



విశాలాంధ్ర-వేంపల్లె: తిరుమల కొండపై భక్తులకు ఏర్పాటు చేసిన వసతి గృహాలకు పెద్ద ఎత్తున అద్దెలు పెంచడం శోచనీయమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. పెంచిన ధరలను నిరసిస్తూ శనివారం స్థానిక వృషబాచలేశ్వర దేవస్థానంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా రామమునిరెడ్డి మాట్లాడుతూ తిరుమల కొండపై ఉన్న శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకొనే భక్తులకు గతంలో రూ.50, రూ.100లకే గదులు అద్దెకు లభించేవన్నారు. ఆధునికీకరణ పేరుతో టిటిడి పాలక మండలి వసతి గృహలకు అద్దెలు భారీగా పెంచి భక్తులకు షాకివ్వడం దారుణమన్నారు. తిరుమలలో సుమారు 6000 గదులు ఉన్నాయని, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న నందకం, పాంచజన్యం, కౌస్తుభం, వకుళమాత వసతి గృహాల్లో ధరలను ఒక్కసారిగా రూ.500, రూ.600 నుంచి రూ.1000కు పెంచడం దారుణం అన్నారు. అలాగే నారాయణగిరి రెస్ట్ హౌస్‌లోని 1, 2, 3లో గదులను రూ.150 నుంచి జీఎస్టీతో కలిపి రూ.1700లు చేయడంతో తిరుమలకు వెళ్లే పేద ప్రజలకు ఆర్థిక భారం పడనుందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రొద్దుటూరులో 2వ రోజు ఇదేం ఖర్మ కార్యక్రమం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని 9వ వార్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ దా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో 2వ రోజు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక 9వ వార్డులోని శ్రీనివాస్ నగర్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి వార్డులోని ప్రజలను కలిసి వారు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతపాలన సాగిస్తున్నారన్నారు. ఎక్కడ ఏ నియోజికవర్గంలో చూసిన ల్యాండ్, శ్యాండ్ మాఫియా సాగుతుందని, అవినీతి, అక్రమాలతో పాలన సాగిస్తున్నారని ఇదేంటని ప్రశ్నిస్తే ప్రతిపక్షాలు, ప్రజలపై అక్రమ కేసులు, దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. అనేక పన్నులు పెంచారని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. పెట్రోలు, డీజిలు, కరెంటు బిల్లులు పెంచి పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మీ కష్టాలకు పరిష్కారం ఉంటుందని ధైర్యం చెప్పారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నాం తాము ఏం చేసిన చెల్లుతుందని అనుకోవడం పొరపాటు అని ప్రజలు అన్ని గమనిస్తున్నారని, భవిశ్యత్తులో ప్రజలే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2024లో ప్రజలే తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం పట్టి అధికారం కట్టబెడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవి సుధాకరురెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, కరీముల్లా, షఫీ, మస్తాన్ గోలే పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ ఘటనలో రహమత్‌బి మృతి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : జనవరి 3వ తేదీ పోరుమామిళ్ల పాతపోస్టాఫీసు వీధిలో గ్యాస్ సిలిండర్ లీకై చెలరేగిన మంటలలో తీవ్రంగా గాయపడిన షేక్ రహమత్‌బి (53) కడపలో రిమ్స్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ నెల 3న రహమత్‌బి వాకింగ్‌కు వెళుతుండగా పాతపోస్టాఫీసు వీధిలో చిన్న హెూటల్ నడుపుతున్న రజియా అంగడిలో గ్యాస్ లీకై మంటలు రేగాయి. వారికి సాయం చేయడానికి రహమత్‌బి మరికొందరు వెళ్లగా వారికి సైతం మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రహమత్‌బిని మెరుగైన వైద్యం కోసం రిమ్స్‌కు తరలించారు. కాగా శనివారం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె హఠాన్మరణంతో వారి కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

చంద్రబాబు రావాలి అమరావతి అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : చంద్రబాబు రావాలి అమరావతి అభివృద్ధి చెందాలని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని శంకరాపురం స్కాట్‌హాలు యందు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమి నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వివిఎస్ అమీర్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బి. హరి ప్రసాద్, పార్లమెంట్ ప్రధాన కార్యధర్శి వికాష్ హరి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. జగన్‌ను నమ్మి ఓటు వేసిన అందుకే ఇదేం కర్మ రాష్ట్రానికి అన్నట్లు ఉందని కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహెూదా తెస్తావని పోలవరం పూర్తిచేస్తావని 3000 పెన్షన్ ఇస్తావని నిన్నే నమ్మారు కాని వారిని నటెట ముంచ్చి అవ్వ, తాతల పెన్షన్ తీసిన ఘనతా జగన్ రెడ్డిదేనన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నగర ప్రధాన కార్యధర్శి జలతోటి జయకుమార్, పార్లమెంటు యసి సేల్ అధ్యక్షులు గన్నెపాటి మల్లేసు, అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు,నగర తెలుగు మహిళ అధ్యక్షురాలు మురికినాటి సునీతా, ప్రధాన కార్యధర్శి వరదా పార్వతి, రాష్ట్ర నాయకులు సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, మాసాపేట శివ, వరప్రసాద్, జీయాఉద్దీన్, నబికోట్ శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షులు మేకల వేంకటేష్ యాదవ్, నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, వార్డు ఇన్చార్జులు కోండెటి జనార్ధన్, బండి జయశేఖర్, గాజులపల్లి రాఘవ, వరదా కిరణ్, రెడ్డయ్య యాదవ్, సుధాకర్ యాదవ్, మరికినాటి రామంజనేయులు, రవి, గౌస్‌పీర్, రాయల్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

కోదండరాముడిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే, పెన్నా సిమెంట్ అధినేత పుట్టంరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారతదేశంలోనే అద్భుత కట్టడమైన ఒంటిమిట్ట కోదండరా మాలయాన్ని రాయచోటి మాజీ ఎమ్మెల్యే పెన్నా సిమెంట్ అధినేత పుట్టంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం టీటీడీ అధికారులు, వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వీరిని దుశ్శాలువ, గజమాలతో సన్మానించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు రామాలయ చరిత్ర విశిష్టత క్షుణ్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డి, గంగపేరూరు ఎంపీటీసీ ప్రతినిధి చాపల సుబ్బారెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, మల్లారెడ్డి, పెద్ద ఎత్తున పెన్నా వేణుగోపాల్‌రెడ్డి అనుచరులు పాల్గొన్నారు.

పేదల మోములో చిరునవ్వే జగన్ సంకల్పం

విశాలాంధ్ర- పులివెందుల: పేదల మోములో చిరునవ్వే సీఎం జగన్ సంకల్పమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందజేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి గడప గడపకు సంక్షేమ ఫలాలను అందించేందుకు ఏర్పాటు చేసిన వాలంటీరు, గ్రామ సచివాలయ వ్యవస్థ అద్భుత ఫలితాలను అందించిందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. కార్యక్రమంలో ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గదుల అద్దె పెంపును ఉపసంహరించుకోవాలి :బీజేపీ

విశాలాంధ్ర-వేంపల్లె: తిరుమలలో వసతి గదుల అద్దె పెంపను రపభుత్వ వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలలో వసతి అద్దె గదుల అద్దె పెంచడం దారుణమన్నారు. తిరుమలను ఆధ్యాత్మిక కేంద్రంగా చూడకుండా వ్యాపార కేంద్రంగా చూస్తూ ఆదాయం పెంచుకోవడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అంతే కాకుండా సామాన్య భక్తులను దేవదేవుని దర్శనానికి దూరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే టీటీడీలో సలహాదురుల మాదిరిగా బోర్డు సభ్యుల సంఖ్య పెంచారని, వారందరరికి జీతాలు ఇచ్చేందుకే మీరు ఈ ధరలు పెంచారా అని టీటీడీ వారిని ప్రశ్నిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాలి హరిప్రసాద్ సుస్మా, సునీల్ కుమార్,అతికారి ప్రసాద్, పద్మ, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కందుల రాజేశ్వరమ్మ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కందుల విద్యాసంస్థల కోశాధికారి, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ 68వ జన్మదిన వేడుకలు కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల స్టూడెంట్స్ క్లబ్, కల్చరల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా జరిపారు. ముందుగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేసి వారికి 68వ పుట్టినరోజు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుని జీవితంలో ఏ వ్యక్తికైనా పుట్టినరోజు శుభాకాంక్షలు పొందడం ఎల్లప్పుడూ ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. అనంతరం కళాశాల పరివాహక ప్రాంతం ఎర్రమాచపల్లిలోని ఆశ నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెంకట శివారెడ్డి, సెక్రెటరీ లిఖితరెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ మూర్తి, వివిధ విభాగాల అధిపతులు, డీన్‌లు, స్టూడెంట్ క్లబ్ కోఆర్డినేటర్ లీనా రాస్తాపూర్, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ వీర శంకర్, ఎన్ఎస్ఎస్ విభాగం కోఆర్డినేటర్ సురేష్ బాబు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్-నగదు స్వాధీనం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: జమ్మలమడుగు టౌన్, ప్రొద్దుటూరు రోడ్ లోని కెనరా బ్యాంక్ మేనేజర్ గదికి ఉన్న కిటికీ కోసి, కిటికీ గ్రిల్ తొలగించి మేనేజర్ రూమ్‌లోకి 2వ తేదీన రాత్రి ప్రవేశించి వస్తువులు దొంగలించిన వ్యక్తిని పట్టుకొని వస్తువులు రికవరీ చేశారు. ముద్దాయి వరదా బాలమురళి వేపరాల గ్రామము, మైలవరం మండలం చెందిన వ్యక్తి గా పోలీసులు తెలిపారు. కెనరా బ్యాంక్ మేనేజర్ కుమ్మర ఈశ్వరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు 3వ తేదీన జమ్మలమడుగు అర్బన్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేసి శనివారం జమ్మలమడుగు అర్బన్ ఇన్‌స్పెక్టర్ సదాశివయ్యకి రాబడిన సమాచారము మేరకు ముద్దాయిని ప్రొద్దుటూరు రోడ్‌లోని ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద అరెస్టు చేసి చోరీ కాబడిన వస్తువులు రికవరి చేశారు. ముద్దాయి బీఈడీ చదువుకొని ఉద్యోగం లేక ఇంటి వద్ద మగ్గము నేసుకొంటు, ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి, రూ.10,00,000 అప్పు చేసినట్లు, సదరు అప్పు తీర్చమని అప్పులవాళ్ళు ఒత్తిడి చేయగా, సదరు అప్పు తీర్చుటకు బ్యాంకు నందు దొంగతనము చేసినట్లు, ముద్దాయి చెప్పారు.

వైఎస్సార్ బీమా పంపిణి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని 5వ వార్డులో కోడూరు రవికుమార్ భార్యకు శనివారం వైఎస్సార్ బీమా పంపిణీ చేశారు. బయమ్మ సచివాలయ పరిధిలోని 5వ వార్డులో నివాసముంటున్న రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపధ్యంలో ప్రభుత్వం నుంచి మంజూరైన వైఎస్సార్ బీమా రూ.లక్ష రూపాయల మొత్తాన్ని రవి భార్యకు కౌన్సిలరు ఖాదర్ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో బయ్యమ్మతొట సచివాలయం అడ్మిన్ సెక్రటరీ సింధూరి, వెల్ఫేర్ సెక్రటరీ బాలవెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రబీ పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలి

విశాలాంధ్ర- లింగాల: రబీ సీజన్‌లో పంటలను సాగు చేసిన రైతులు ఈ క్రాప్‌లో నమోదు చేయించు కోవాలని వ్యవసాయాధికారి రమేష్ తెలిపారు. లింగాల మండలం దొండ్లవాగు గ్రామంలో శనివారం ఈ క్రాప్ నమోదు చేస్తున్న పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వారి పంటలను ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని, ఈ క్రాప్ చేయించుకున్న రైతులకు మాత్రమే పంటలబీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, మద్దతుధర తదితర పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రభుత్వం రైతులకు ఏ సహాయం చేయాలన్నా ఈ క్రాప్‌నే ప్రామాణికంగా తీసుకుంటుందన్నారు. కావున పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా

అంజద్‌భాషాపై ప్రెస్‌మీట్ పెట్టడం బాధాకరం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కులాలకు మతాలకు వర్గాలకు తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే డిప్యూటీ సీఎం అంజాద్‌భాషా పై ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడటం చాలా బాధాకరమని సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. శనివారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలో 4190 పింఛన్ దారులకు నోటీసులు పంపించడం జరిగిందని తెలిపారు. అందులో ఉపముఖ్యమంత్రి అంజాద్‌భాషా, సురేష్‌బాబు సచివాలయం సిబ్బంది పార్టీ నాయకులతో సంప్రదింపులు జరిపి అందులోని నాలుగువేల వందమందికి మళ్ళీ పెన్షన్లు అర్హులుగా గుర్తించామన్నారు. వీరిలో 97 మాత్రమే పరిశీలనలో ఉన్నాయని తెలిపారు. అర్హులైన వారు ఎవరైనా సరే మా పెన్షన్ పోయిందని తమ దృష్టికి తీసుకెళ్తే సమస్యలను పరిష్కరించి పెన్షన్ వచ్చేలా చూస్తామన్నారు. అదేపనిగా పని గట్టుకొని ప్రభుత్వంపై బురదలు చల్లే విధంగా టిడిపి, జనసేన నాయకులు నమ్మి నిజాయితీగల ఉపముఖ్యమంత్రి సౌమ్యుడు అయిన అంజాద్‌భాషపై మాట్లాడడం సరికాదన్నారు. నిజానికి క్షమాపణ చెప్పాల్సింది అంజాద్‌భాష కాదని దళితులకు ద్రోహం చేస్తున్న దళిత నాయకులే దళితులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు చైతన్య, డివిజన్ కార్పొరేటర్ చెన్నయ్య, 14 డివిజన్ కార్పొరేటర్ కే బాబు, 26వ డివిజన్ ఇన్చార్జి త్యాగరాజు, బండి ప్రసాద్, వినోద్ కుమార్, గంగారపు చిట్టిబాబు, సీమోన్, లక్ష్మీనారాయణ, ఓబులేసు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.4.50లక్షల సీఎం సహాయ నిధి పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణం రోటరీపురంలో నివాసముంటున్న అబ్దుల్ రషీద్‌కు రూ.4.50లక్షల సీఎం సహాయ నిధి చెక్కును వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వైఎస్ భాస్కర్‌రెడ్డి చేతులమీదుగా శనివారం అందజేశారు. అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి అనారోగ్యం తో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని రోటరీ పురం వైఎస్సార్సీపీ నాయకులు , బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, బాబయ్యలు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అబ్దుల్ రషీద్ ఆరోగ్యం నయమవ్వడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.4.50లక్షలు మంజూరైంది. ఈ చెక్కును వైఎస్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి,, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఈశ్వరయ్య,, మునిసిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, దేవాదాయ మాజీ చైర్మెన్ ఏర్వ వెంకట సుబ్బయ్య, వైసీపీ నాయకుడు కడియాల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

కాలనీ రోడ్డు పై గొయ్యిను కూడా పట్టించుకోరా:సిపిఐ

సమస్య పరిష్కారంకై సచివాలయం వద్ద సిపిఐ నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : నగరంలోని 48వ డివిజన్ పరిధిలో పేదల నివాసముంటున్న బుడగ జంగం కాలనీకి వెళ్ళే రోడ్డులో కల్వర్టు గొయ్యి ఏర్పడినా నగరపాలక అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం అత్యంత దారుణమని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ విమర్శించారు. నడిరోడ్డులో పెద్ద గొయ్యి ఏర్పడినప్పటికీ మరమ్మత్తులు చేయడంలో నగరపాలక అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ 48వ డివిజన్ రామరాజు పల్లె సచివాలయం వద్ద శనివారం స్థానికులతో కలసి సిపిఐ నాయకులు ఆందోళన చేపట్టారు. కడప నగరంలో వీధిలోని చిన్న చిన్న సమస్యలను కూడా సకాలంలో పరిష్కరించలేని దుస్థితిలో నగరపాలక అధికార యంత్రాంగం ఉండటం సిగ్గుచేటన్నారు. నిధుల సమస్యతోనే మౌలిక సమస్యలను విస్మరిస్తుండటం దారుణమన్నారు. అనంతరం తక్షణం నడిరోడ్లో ఉండే కల్వర్టు గొయ్యి సమస్యను పరిష్కరించాలని సచివాలయ కార్యదర్శి గురు హైమావతికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు కె.మునయ్య, పి.మల్లికార్జున, బుడగ జంగం కాలనీ సిపిఐ శాఖ కార్యదర్శి దస్తగిరి, స్థానికులు చెంచయ్య, లక్ష్మయ్య, రవి, సాలప్ప, మదార్, లచ్చి, నాగరాజు, గోవిందు, రమణయ్య, మాంతయ్య, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పేదలపై అధిక భారాలు మోపుతున్న జగన్ ప్రభుత్వం

విశాలాంధ్ర-చెన్నూరు : అధిక ధరలతో పేదలపై భారం మోపి వారు ఆర్థికంగా చితికిపోతున్నారని కోలుకోలేని విధంగా వారి కుటుంబాలు దెబ్బతింటున్నాయని ఇది జగన్ ప్రభుత్వ అసమర్థతేనని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శివాలపల్లె గ్రామ పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ రూపాయి ఆశ చూపి రూ.10లు లాక్కుంటున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది జగన్ ప్రభుత్వమేనని పేదలపై ఇస్తున్నట్లు ఇచ్చి వారిని ఆర్థికంగా కోలుకోలేని దెబ్బతీస్తున్నారని ఏ వస్తువు చూసినా కొనలేని విధంగా ధరలు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్ హుసేన్, యువ నాయకులు కల్లూరి ఓబులరెడ్డి, శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు సుంకేసుల శ్రీనివాసులు, ఆకుల చలపతి, పర్వతరెడ్డి, కొక్కరాయపల్లె సుధాకర్‌రెడ్డి, కొక్కరాయపల్లె నరసింహులు, బిట్లు నరసింహులు, శివాలపల్లె ప్రసాద్, వల్లూరు శివ, జయరాజ్, చెన్నూరు రాంప్రసాద్, చెన్నయ్య, గుండాల పుల్లయ్య, ఎల్.రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత సాయి దామోదరన్‌కు అభినందనలు

విశాలాంధ్ర-సిద్ధవటం : సిద్ధవటం గ్రామ పంచాయతీలోని దిగువపేటలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామాలయ ప్రభుత్వయేతర సంస్థ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ తరపున టాయిలెట్ కాంప్లెక్స్‌ను నిర్మించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి ప్రభాకర్ రెడ్డి ప్రారంభోత్సవం చేసి మాట్లాడారు. గ్రామాలయ వ్యవస్థాపక సీఈవో, పద్మశ్రీ అవార్డు గ్రహీత తమిళనాడుకు చెందిన సాయి దామోదరన్ ఈ విధంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థుల కోసం టాయిలెట్ కాంప్లెక్స్ లను నిర్మించడం సంతోషమని జిల్లాలో మొత్తం 50 చోట్ల నిర్మించడానికి స్వచ్ఛంద సంస్థ నుండి అనుమతి కోరగా జిల్లా సమగ్ర శిక్ష నుంచి స్వాగతించడం జరిగిందని ఒక్కో టాయిలెట్ నిర్మాణం విలువ రెండు లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల రూపాయలు దాదాపు విలువ చేస్తుందని ఇలా జిల్లాలో మొత్తం దాదాపు ఒక కోటి పైబడి 50 టాయిలెట్ నిర్మాణాలకు ఖర్చు వస్తుందని జిల్లాలో 50 చోట్ల టాయిలెట్ కాంప్లెక్స్ లు నిర్మించబోతున్నారని స్వచ్ఛంద సంస్థ తరఫున దామోదరన్ చేస్తున్న ఈ మంచి పనిని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, హెడ్మాస్టర్ వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు విశాల,గీత,ఈశ్వరయ్య హెల్త్ ఎడ్యుకేటర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

ఎస్సీల అభివృద్ధి గాలికి వదిలేసి వారి నిధులను వాడుకోవడం సరికాదు

నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళితులకు చెందాల్సిన 27 పథకాలను రద్దుచేసి దళిత ద్రోహిగా ఈ ప్రభుత్వం మారాదన్నారు. ఎస్సీలకు కేటాయించిన రూ.7000 కోట్ల బడ్జెట్లో ఒక్క రూపాయి అయినా ఎస్సీల సంక్షేమం కోసం కానీ, ఎస్సీ నిరుద్యోగుల స్వయం ఉపాధికి గాని ఖర్చు చేయకుండా ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించిన నిధులను నవరత్నాలకు మళ్లించడం పై తీవ్ర స్థాయిలో హైకోర్టు ఎస్సీల అభివృద్ధి గాలికి వదిలేసి వారి నిధులను మాత్రం నీ సొంతానికి వాడుకోవడం తప్పు అని తేల్చిందన్నారు. రాజకీయ నిరుద్యోగులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాల, మాదిగ,రెల్లి కులాలకు కార్పొరేషన్లగా విభజించి కార్పొరేషన్ చైర్మన్ లగా చేశారు తప్ప ఆ కార్పొరేషన్ నుంచి ఎంత ఖర్చు చేశారో చెప్పాలన్నారు అన్నారు. టీడీపీ హయాంలో లబ్ధి పొంది ఎస్సీ నిరుద్యోగులు, మహిళలు, విద్యార్థులు ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిన ఘనత నారా చంద్రబాబునాయుడుకు దక్కుతుందని అన్నారు. ఇప్పటికైనా ఎస్సీలకు కేటాయించిన బడ్జెట్ ను కేవలం ఎస్సీల కోసమే ఖర్చు పెట్టాలని ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికలలో ఎస్సీలంతా ఈ ప్రభుత్వం పైన తిరగబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, ఐటీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కె.మెరిన్ ప్రసాద్ నాయకులు గంగరాజు, సుబ్బారాయుడు,శీను పాల్గొన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబం నిన్నటికంటే నేడు నేటికంటే రేపు బాగుండేల నవరత్నాలతో నవ శకానికి నాంది పలికి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పనిచేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. శనివారం 42/2 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ సచివాలయం- 4 పరిధిలోని రవీంద్రనగర్ నబీకోట వద్ద గల పలు వీధులలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మ షఫీ, బాల స్వామి రెడ్డి, నిరంజన్ రెడ్డి, వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, డాక్టర్ సోహైల్ అహమ్మద్, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పసుపులేటి మనోజ్ కుమార్, నాయకురాళ్లు టి.వి.సుబ్బమ్మ, నరాయనమ్మ, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి: సెబ్ సిఐ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలని సెబ్ సీఐ రామాంజనేయులు వివరించారు. శనివారం పట్టణంలోని స్థానిక లోయోల కళాశాల ఆవరణలో ఈ అంశంపై విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల యువత డ్రక్స్‌కీ బానిసై ఆరోగ్యపరంగా మెంటల్ గా చాలా ఇబ్బందులకు గువుతోందన్నారు. అందులో భాగంగానే యువతకు సమాచారం ఇవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. అలాగే యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి దూమ ,మధ్య,పానం , డ్రక్సు తదితర నిషేదిత పదార్థాలకు బానిసలైతే వారి కుటుంబంలో ఆర్థికంగా జీవన విధానాన్ని తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడితే అటువంటి వారిని తమకు అప్పగిస్తే వారిని పూర్తిగా దురలవాట్ల నుండి పూర్తిగా మానేసేందుకు జ్ఞానం కలిగేలా చేస్తామని ఆయన తెలిపారు. అలాగే కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శిబిరంలో సుమారు 150 మంది విద్యారులు స్వచ్ఛందంగా రక్తదానంచేశారని, ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అమలు ఫాదర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

జానపద నృత్య పోటీలల్లో భవితకు ప్రధమ బహుమతి

విశాలాంధ్ర-పులివెందుల: తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం సౌత్‌జోనస యూత్ ఫెస్టివల్ నిర్వహించిన జానపద నృత్య పోటీలల్లో భవిత గ్రూపునకు ప్రధమ బహుమతి లభించింది. పులివెందులకు చెందిన సుంకు వరదరాజులు కుమార్తె లక్ష్మిభవిత తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఈ సందర్భంగా 36వ ఇంటర్ యూనివర్శిటీ సౌత్‌జోన్ యూత్ ఫెస్టివల్‌ల భవిత అద్భుత ప్రదర్శనలిచ్చి ప్రధమ బహుమతి సాధించారు. ఫిబ్రవరిలో బెంగళూరులో నిర్వహించే జాతీయస్థాయిలో పోటీలకు భవిత గ్రూపు ఎంపికచేశారు. అక్కడ కూడా భవిత గ్రూపు అద్భుత ప్రతిభచాటి ప్రధమస్థానంలో నిలవాలని భవిత తల్లిదండ్రులు, బంధువులు ఆకాంక్షించారు.

వాళ్లందరూ స్వాహాదారులే:తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: సీఎం జగన్ నియమించుకున్న సలహాదారులందరూ స్వాహాదారులేనని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వైపు ఆర్థికసంక్షోభం తలెత్తుతున్న సమయంలో మరోవైపు లెక్కకు మించి సలహాదారులను నియమిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం దారుణమన్నారు. ఆర్థికసంక్షోభం కారణంగా ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించలేదన్నారు. విశ్రాంత ఉద్యోగులకు కూడా సకాలంలో పింఛను కూడా అందివ్వకపోవడం అన్యాయమన్నారు. ఇదే సుపరిపాలనంటే అంటూ జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. రైతులకు కూడా సకాలంలో ధాన్యం సేకరణ డబ్బులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన మండిపడ్డారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఒక్కో సలహాదారుడికి సెలకు సరాసరి రూ.5లక్షలు ఖర్చు చేస్తుందన్నారు. ఈ సలహాదారులందరూ లక్షల మొత్తంలో డబ్బులు తీసుకుంటూ కూడా స్వాహాదారులుగా మారారని దుయ్యబట్టారు. దీన్ని అస్మదీయులకు దోచిపెట్టే పథకం అంటారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సలహాదారులను నియామకానికి స్వస్తి పలకాలని, ఇప్పటికే నియమించిన వారందరూ కూడా స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని, అలాగే ముఖ్యమంత్రి కూడా ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం

విశాలాంధ్ర - కమలాపురం : అనారోగ్యంతో బాధ పడుతున్న వ్యక్తికి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేసిన తెలుగునాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు కాశిభట్ల సాయినాథ్ శర్మ తనయుడు యువ నాయకుడు కాశిభట్ల మణికంఠ శర్మ. నియోజకవర్గం కేంద్ర పరిధిలోని శనివారం అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని విషయాలను తెలుసుకున్న యువ నాయకుడు సికే దీన్నే మండలం తాడిగొట్ల గ్రామానికి చెందిన లేవనూరు సుబ్బన్న అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్నీ తెలుసుకొని లేవనూరు సుబ్బన్నను పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి సుబ్బన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా బాధితుడు సుబ్బన్న వారి కృతజ్ఞతలు తెలిపారు.

ఎంబీసీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి, ఎంపీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు సుంకేసుల బాదుల్లా ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి, యువ నాయకులు అహ్మద్ బాషాలు వేర్వేరు సందర్భాలలో ఎంబీసీ క్యాలెండర్ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా అందలమెక్కించిన సామాజిక విప్లవకారుడు సంక్షేమ పథకాల సారధి గాంధీజీ కలలకున్న గ్రామ స్వరాజ్య పాలనకు వారధి మన సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షుడు సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతూ 2024 ఎన్నికల్లో బీసీలమంతా అండగా ఉండి మళ్ళీ సీఎంగా జగన్‌ను గెలిపించుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓ రసూల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగిడాలా పెద్దన్న, ప్రచారకార్యదర్శి కుళాయిప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె మహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధయ్య, నగర అధ్యక్షులు అలీబాషా, నగర ఉపాధ్యక్షులు మల్లి, శేఖర్, బాబు, మస్తాన్, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: విద్యుత్ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఈనెల 9వ తేదిన ఎస్ఈ విద్యుత్ భవన్ వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(యూఈసీడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి కె.సురేష్ బాబు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు ప్రతి నెల 1వ తేదిన జీతం ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 10సంవత్సరాల సర్వీస్ ఇన్సెంటివ్‌ను కొనసాగించాలని, జిల్లా వ్యాప్తంగా చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. ప్రతి సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్‌మేన్‌ను నియమించాలని అన్నారు. ఈ సమస్యలన్నింటి పైన ఎస్ఈ వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఎలాంటి స్పందన లేని కారణంగా 9వ తేదిన ధర్నా నిర్వమించాలని కమిటి నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

జీఓ నెం.1ని రద్దు చేయాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్షం ఆందోళన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.1ని రద్దు చేయాలని అఖిలపక్ష నేతలు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. శనివారం సీపీఐ, టీడీపీ, సీపీఎం, కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంపై రోజు రోజుకు ప్రజలలో వ్యతిరేకత పెరుగుతున్నదన్నారు. ప్రతిపక్షాలు జగన్ పాలనకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, ప్రభుత్వంపై ఎవరు విమర్శలు చేయరాదన్న దురుద్దేశంతో ఈ చీకటి జీఓ నెం.1ని తీసుకువచ్చారన్నారు. ముఖ్యమంత్రికి అభద్రత, భయం ఉండటం చేతనే ప్రజలలోకి రాలేని పక్షంలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతున్నదని ప్రజలు ఎవ్వరు ఈ నియంత పాలన విశ్వసించరని రానున్న ఎన్నికల్లో ప్రజలే తమ ఓటుతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెపుతారన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, పీఎండీ నజీర్, ఈవి సుధాకర్ రెడ్డి, టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి సుబ్బరాయుడు, లాల్‌బాష తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

చీకటి జీవో 1ను రద్దు చేయాలి

టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలకు,వామపక్షాలకు ఉద్యమాలను నిరోధించడానికే ర్యాలీలు, రోడ్‌షోలు నిషేదిస్తూ చీకటి జీవో నెంబర్ 1ను తేవడం దుర్మార్గమని బ్రిటిష్ ప్రభుత్వాన్ని తలదన్నే విధంగా ఈ ప్రభుత్వం అవలంబిస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గకార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ అన్నారు. శనివారం ఆమె విశాలాంధ్రతో మాట్లాడుతూ రాజ్యాంగంలో ఇచ్చిన వాక్‌స్వాతంత్ర్యాన్ని ప్రజాస్వామ్యాన్ని కూడా ఖూనీ చేయడమేనన్నారు. నెల్లూరు, గుంటూరులో జరిగిన సంఘటనలు దురదృష్టకరమని దానికి నిర్వాహకులు, పోలీసులు బాధ్యత వహించాలన్నారు. దాన్ని సాకుగా చూపి రాష్ట్రవ్యాప్తంగా నిషేధించడం అన్యాయమన్నారు. అధికార పార్టీ సీఎం రాజమండ్రిలో వేలాది మంది సమక్షంలో పెన్షన్‌లు పంపిణీ చేస్తే ఆ అవకాశాన్ని పోలీసులు కల్పించారు. వైసీపీ పార్టీ గడపగడపకు మన ప్రభుత్వమని వేలాది మందితో ర్యాలీలకు అనుమతి ఇస్తున్నారని ఇదేమిటని ప్రశ్నించారు. ఈ చట్టం అధికార పార్టీకి వర్తించదా అని దుయ్యపట్టారు. సంక్షేమం పేరుతో అవ్వాతాతలకు పెన్షన్లకు నోటీసులు ఇచ్చి కోత విధించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 3లక్షల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని నేటికీ చేయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులకు జీతాలు పెంచి కనీస వేతనాలు అమలు చేస్తామన్న హామీ అమలు చేయలేదన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచి పేదలను ఇబ్బందులు పెడుతున్న ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ ఉద్యమాన్ని ఎవరు ఆపలేరని అరచేతిని అడ్డుపెడితే సూర్యకాంతిని ఆపలేరన్నారు.

జీవో నెంబర్ ఒకటి రాజ్యాంగ విరుద్ధం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : బ్రిటిష్ వారు 1861లో ప్రవేశపెట్టిన పోలీస్ యాక్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటిగా మార్పు చేసి విడుదల చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్ అన్నారు. బ్రిటిష్ హయాంలో స్వాతంత్రం కోసం ప్రజలు రోడ్లమీదకు వచ్చి నిరసనలు తెలపడం, శాంతియుత ధర్నాలు చేయడంతో బ్రిటిష్ వారు 1861 పోలీస్ యాక్ట్ ను విధించి స్వాతంత్ర సమరయోధులను తొక్కేయాలని ప్రయత్నించింది. ఇప్పుడు ఈ జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడమే అన్నారు. ఈ జీవో వల్ల ఉద్యోగ సంఘాలు, విద్యార్థి సంఘాలు, కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, ప్రజలు, ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించే హక్కులను కోల్పోతాయి. ఇది ప్రజా వ్యతిరేక జీవో. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పోలీస్ యాక్ట్ 30 ను ఉపయోగించుకుంటున్నది. కాబట్టి ఈ జీవో నెంబర్ వన్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

జీవో 1 ప్రతిపక్షాలకేనా పాలక పక్షానికి వర్తించదా:టిడిపి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు అమీర్ బాబు, వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 1 ప్రకారం ర్యాలీలు, సభలు నిర్వహించకూడదని ప్రభుత్వం ఒకవైపు చెపుతూనే ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్దపెద్ద ర్యాలీలు, బాణసంచాలు కాలుస్తూ తిరుగుతూ ఉంటే పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గంలో సభలను, ర్యాలీలను నిర్వహించకుండా పోలీసులు ప్రజలను లాఠీచార్జ్ చేస్తూ ప్రజలను భయాందోళన గురి చేశారని ఇటువంటి దుర్మార్గానికి పోలీసులు ప్రవర్తించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రెడ్డయ్య యాదవ్, నగర తెలుగు యువత అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, 11 వ డివిజన్ నాయకులు రమేష్ బాబు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం

విశాలాంధ్ర - కాశినాయన : కొండ్రాజు పల్లి సచివాలయంలో డాక్టర్ రంగ లక్ష్మి ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫిజిసియన్ కాన్సెప్ట్ శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో 52మందికి వైద్యసేవలు అందించి మందులు ఇచ్చారు. 6మందిగర్భిణీ స్త్రీలు, ముగ్గురు బాలింతలు ఇద్దరు చిన్నపిల్లలకు పరీక్ష లు చేసి రక్త హీనత వున్నవారికి ఐరన్, క్యాల్షియమ్ మాత్రలు ఇచ్చారు. షుగర్, బీపి ఆస్తమా, చర్మ వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, జలుబు, దగ్గు, జ్వరంవున్నవారికి మందులు ఇచ్చారు. దీర్ఘ కాలికజబ్బులు, ఆరోగ్యశ్రీ చికిత్స లు పొందిన వారి వివరాలు రికార్డు చేసినట్లు, వారి ఇంటివద్ద నే వారికి మందులు ఇవ్వడానికి వీలు అవుతుందని డాక్టర్ తెలిపారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రములోని చిన్న పిల్లలకు పోషకాహారం ఎలా ఇస్తున్నారు, పరిశుభ్రత ఎలా వున్నది, అంగన్వాడీ కేంద్రం పరి సరాలు శుభ్రంగా వుంచుకోవాలని తెలిపారు. వైద్యానికి వచ్చే వారు ఆధార్ కార్డు తెచ్చు కోవాలని ప్రజలను చైతన్య పరచడం, వారిని సచివాలయం వద్ద కు వచ్చేటట్లు చూడాలని మండల ఆరోగ్యవిస్తరణ అధికారులు శ్రీనివాసరెడ్డి, సుబ్బరాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఏయన్‌యమ్ లక్ష్మీదేవి, 104 సిబ్బంది పద్మజ, రవి, ఆశా కార్యకర్తలు ఉదయ లక్ష్మి, సుబ్బమ్మ, కొండ్రాజు పల్లి, కే యస్ కొట్టాల, బసన పల్లి గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

పింఛన్లు పంపిణీ



విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ మున్సిపాలిటీ 33వ వార్డు సచివాలయంలో సీఎం వైఎస్ జగన్ కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను 33వ వార్డు కౌన్సిలర్ మిత్తికాయల సునీత యాదవ్, వార్డు ఇన్‌చార్జి మిత్తికాయల రమణ యాదవ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పెంచలయ్య, జాన్సి రాణి, నాగేంద్ర ప్రసాద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఫ్లోరైడ్ నీటితో ఇబ్బందులు ఎదుర్కుంటున్నాం

విశాలాంధ్ర -కొండాపురం: గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామమైన తాళ్ల ప్రొద్దుటూరు గ్రామానికి ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావాసా కాలనీలో ఏర్పాటుచేసిన నీటి బోరులలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉండటం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కుంటున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, గోరుశెట్టి బాబులు శనివారం జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులును కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సంధ ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలో ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మా ణం పూర్తి ఐనందున చిత్రావతి నది నుండి పైప్‌లైన్‌ల ద్వారా మంచి నీటిని అందించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కోరారు. ఈ విశ యంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌ని కలిసి విన్నవించడం జరిగిందని వారు గ్రామీణ నీటి సరఫరా అధికారులకు తగు చర్యలు తీసుకో వాలని తెలిపారు. వెంటనే తగు చర్యలు చేపట్టాలని గ్రామస్థుల తరపున వేడుకుంటున్నాం అని పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం



విశాలాంధ్ర- వేముల: జాతీయ సేవా పథకంలో భాగంగా తాము చేపట్టే సామాజిక సేవలను మరింత విస్తృత పరుస్తామని ఆహార విజ్ఞానశాస్త్ర, సాంకేతిక కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజశేఖర్‌లు పేర్కొన్నారు. వేముల మండలం ఎద్దులయేని గ్రామంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తొలగించి పరిశుభ్రపరచారు. అలాగే ఆహారంలో పోషకాలు జోడింపు ప్రక్రియ లో భాగంగా రాగి ఓట్స్ లడ్డు, బొప్పాయి జామ్ తదితర వాటిని తయారు చేసే విధానాలను విద్యార్థులు తయారుచేసి ప్రజలకు చూపించారు. అలాగే వీటి ఉపయోగాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు చాంద్ బాషా, రాజా, గ్రామ వాలంటీర్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

పంచాయతీలలో లక్ష్యాలను అధిగమించాలి -జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి



విశాలాంధ్ర -రాజంపేట: గ్రామపంచాయతీలో కార్యదర్శులు డిజిటల్ ఆపరేటర్లు కంప్యూటర్ ఆపరేటర్లు సక్రమంగా విధులకు హాజరవుతూ లక్ష్యాలను అధిగమించేందుకు తన వంతు కృషి చేయాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి గ్రామపంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ ఆపరేటర్లకు కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. శనివారం పట్టణంలోని న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ రకాల అంశాలపై సమీక్షించారు. మండలాల వారిగా పంచాయతీ కార్యదర్శులను డిజిటల్ , కంప్యూటర్ ఆపరేటర్ల తో పంచాయతీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. కొన్ని మండలాల్లో లక్ష్యాన్ని చేరుకోకపోవడంతో వారికి పద్ధతి మార్చుకోవాలని సూచించారు లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో కుక్కలు కోతులు లేకుండా చూడాలని తెలిపారు అదే విధంగా 100శాతం పన్నులను రాబట్టాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయరాదని పంచాయతీల్లో ప్రత్యేక బోర్డులు పెట్టాలని చెప్పారు. ఎవరైనా పంచాయతీ అధికారులు మాట వినకుండా వారి ఇష్టం వచ్చినట్టు ప్రవర్తిస్తూ చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేస్తే కేసులు నమోదు చేయాలని సూచించారు.అదేవిధంగా ఇళ్లలోంచి మురుగునీరు హోటల్లో వారు రోడ్లపైకి మురుగు నీరు వదులుతుంటే అటువంటి వారిపై సత్వర చర్యలు తీసుకొని పారిశుధ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకొని అంటువ్యాధులు ప్రబలకుండా సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు.ఉన్నతాధికారులు ఫోన్ చేసినప్పుడు తప్పకుండా ఫోన్ స్పందించాలని తెలిపారు. లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించండి



విశాలాంధ్ర-పీలేరు: పీలేరు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ జి.రవి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మండలంలో భూ భకాసురుల భూ దాహానికి అంతులేదని ఆవేదన చెందుతూ కొన్ని సంవత్సరాలుగా పీలేరు మండలంలో అంబేడ్కర్ భవనం కోసం స్థలం కేటాయించాలని జిల్లా, మండల స్థాయి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. వినతిపత్రాల మేరకు ఇదివరలో భవన నిర్మాణం కోసం అనువు లేనిచోట స్థలాన్ని కేటాయించారు అయితే పీలేరు మండలంలో ప్రభుత్వ భూముల దురాక్రమణలో భాగంగా గూడరేవు పల్లి గ్రామం రెవెన్యూ దాఖలా సర్వే నెం 200/3 లో 0.53 సెంట్ల భూమిని రెవెన్యూశాఖ స్వాధీనం చేసుకున్నారు.కావున ఆ స్థలాన్ని అంబేడ్కర్ భవనం కొరకు కేటాయించాలని కోరగా తహశీల్దార్ జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి తన సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాలమహనాడు రాయలసీమ జిల్లాల కార్యదర్శి నగరిమడుగు సుబాష్,జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున, భారతీయ అంబేడ్కర్ సేన జిల్లా కో - కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, రాష్ట్ర గిరిజన సమైక్య పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్,మాలమహనాడు సీనియర్ నాయకులు కె.గట్టప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్,మండల ప్రచార కార్యదర్శి దప్పేపల్లి అనంద్, మండల కోశాధికారి మద్దెల బాలగంగాధర్,చీకటిపల్లి సాయి,తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో డేటా బేస్‌పై అవగాహన



విశాలాంధ్ర-మదనపల్లి: అంగళ్ళు లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సి.ఎస్.టి విద్యార్థులకు లైనెక్స్ అండ్ డేటాబేస్ పై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్సు పర్సన్ గా కళాశాల పూర్వ విద్యార్థి మరియు ఇన్ఫోబెల్ ఐటీ సోలుషన్స్, సిస్టం ఇంజనీర్ ఆలూరు ఇందుప్రియ పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం లైనెక్స్ ఆపరేటింగ్ సిస్టం పై ఐటీ కంపెనీ లలో జరిగే డెవలప్మెంట్ మరియు ఉద్యోగ అవకాశాల గురుంచి విద్యార్థులకు వివరించారు. ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో లైనెక్స్ అగ్రగామిగా పరిగణించబడుతుంది అని, ఇది చాలా వరకు ల్యాప్‌టాప్ సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ స్పెసిఫికేషన్‌లకు అనుకూలంగా ఉంటుంది అన్నారు. మీరు కొనుగోలు చేసే దాదాపు ప్రతి ల్యాప్‌టాప్‌లో లైనెక్స్ ని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు అని అన్నారు. హార్డ్‌వేర్‌కు సరైన హార్డ్‌వేర్ డ్రైవర్లు అందుబాటులో లేకుంటే ల్యాప్‌టాప్ యొక్క కొన్ని విధులు పనిచేయవు మరియు పేలవమైన ఆప్టిమైజేషన్ కారణంగా ల్యాప్‌టాప్ బ్యాటరీ జీవితం దెబ్బతినవచ్చు. కావున మన హార్డ్వేర్ కు సరియగు లైనెక్స్ ను ఇన్స్టాల్ చేయాలనీ అన్నారు. విద్యార్థులు వీటిపై అవగహన పెంచుకొని మన సిస్టం ను భద్రపరుచుకొనేలా ఉండాలని అన్నారు. కార్యక్రమం లో అలుమ్ని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించుకో ప్రాణాలు కాపాడుకో

విశాలాంధ్ర-రామాపురం : ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని లక్కిరెడ్డిప పల్లి సిఐ వరప్రసాద్ తెలిపారు. కడప రాయచోటి ప్రధాన రహదారిలో ఉన్న మండల కేంద్రమైన రామాపురంలో ద్విచక్ర వాహనదారులకు పలు సూచనలు సలహాలు అందించారు. హెల్మెట్ ధరించి వాహనం నడిగితే ఎలాంటి ప్రమాదాలు జరగినా మనకు మనము రక్షించుకోవచ్చుని ఆయన అన్నారు. ఆటోలు మిగతా వాహనాల వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ దగ్గర ఉంచుకోవాలని అలాగే వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఎక్కువ స్పీడ్‌తో వాహనాలు నడపకూడదని మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ రహదారిలో సూచించిన నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలన్నారు

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చు



విశాలాంధ్ర- రామాపురం : వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జయరాణి శనివారం రైతులకు తెలియజేశారు. మండలంలోని చిట్లూరు గ్రామంలో రైతులు సాగు చేసిన వేరుశనగ పంట పొలంలో పొలంబడి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నాగమణి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన జయరాణి రైతుల పొలంబడి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వేరుశన్గ విత్తనం విత్త ముందు నుంచి విత్తనం. తయారయ్యే వరకు రైతు అవలంబించవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పంట దిగుబడి అధికంగా రావాలంటే పంటలో కంచె పంటలు, ఎర పంటలు ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రామాపురము మండలంలోని రైతుభరోసా సిబ్బంది, రైతు శిక్షణా కేంద్రము సుచిత్ర, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సూరం వెంకటరామిరెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిపై హత్యాయత్నానికి పాల్పడిన యువకుడు అరెస్ట్

విశాలాంధ్ర-మదనపల్లె : ఆర్థిక లావాదేవీల కారణంతో వృద్ధుడి పై హత్యాయత్నానికి పాల్పడిన యువకున్ని శనివారం రెండో పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ మురళీకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. వాల్మీకిపురం మండలం సాకిరేవుపల్లి కు చెందిన వారాధి (62) మదనపల్లె ఎస్టేట్లో నివాసం ఉంటూ తమలపాకుల వ్యాపారం చేసేవాడు. కాగా కలికిరి మండలం ఇందిరమ్మ కాలనీలో నివాసముండే సుధాకర్, పార్వతి దంపతులకు రూ. 80000 నగదు అప్పుగా ఇచ్చాడు. ఈ క్రమంలో తాను ఇచ్చిన అప్పును చెల్లించాలని వారాధి వారిని కాస్త గట్టిగా అడిగాడు. ఈ విషయం బెంగళూరులో ఉన్న సుధాకర్ పార్వతీ దంపతుల కుమారుడు భాను ప్రకాష్ (23)కు తెలిసింది. దీంతో వారాధిని అంతమొందించా లని భావించిన భానుప్రకాష్ శుక్రవారం బెంగళూరు నుంచి మదనపల్లె కు చేరుకున్నాడు. ఎస్టేట్ లోని వారాధి ఇంటి నందు కాపు కాచి ఉదయం 6 గంటలకు బయటకు వచ్చిన అతనిపై కత్తితో దాడి చేసి హత్య యత్నానికి తెగబడ్డాడు. కుటుంబ సభ్యులు స్థానికులు భాను ప్రకాష్ అడ్డుకొని పోలీసులకు అప్పచెప్పారు. గాయపడిన వారాధిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు భాను ప్రకాష్ పై హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు నిందుతున్ని శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

సిపిఐ ఉద్యమాలకు స్పందించిన అన్నమయ్య జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలో పెరిగిపోతున్న భూ ఆక్రములను నివారించాలని సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమాలకు, ఫిర్యాదులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష స్పందించి భూఆక్రమణదారులకు నోటీసులు, భూ ఆక్రమణదారులకు సహకరించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, ఏఐటీయుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ పేర్కొన్నారు. శనివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1155 సర్వేనెంబర్లో ఉన్నటువంటి భూమిని గత టిడిపి ప్రభుత్వంలో పనిచేసిన తాసిల్దారు రోశయ్య భూకబ్జాదారులతో కుమ్మక్కై భూమిని దొంగ ఆన్లైన్ చేశారన్నారు. దొంగ ఆన్లైన్లో రద్దుచేసి అక్కడే ఉన్నటువంటి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.భూ కబ్జాదారుల నుండి ఆక్రమణ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అసైన్మెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల బాల్ రెడ్డిపల్లి దళితులకు అండగా నిలబడి ఓబులవారిపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి సి నాగమ్మ, చిట్వేల్ సిపిఐ మండల కార్యదర్శి టి ప్రసాద్, రైల్వేకోడూరు మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బి కొత్తకోట: నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్ శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మేనేజర్ రామా దేవి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక ప్రజల కోసం ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సెక్రెటరీ సలీం భాష వైసిపి నాయకులు నక్కా మహేష్ ఎస్ఎస్ ఫయాజ్. బండెన్న స్వామి దేవాలయం పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి రైతు ఉత్పత్తుల సంఘం మండల అధ్యక్షుడు శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సిపిఐ ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : సీపీఐ ముద్దుబిడ్డ ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపసముద్రం కాలనీలో కేకు కట్ చేసి స్వీట్లు పంచారు. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జన్మదినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ వారు మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో యువతకు భగత్ సింగ్ ఆదర్శంగా నిలిచారని ఈ రోజుల్లో గుజ్జుల ఈశ్వరయ్య లాంటి యువత వేలమంది గుజ్జుల ఈశ్వరయ్యని ఆదర్శంగా తీసుకొని ఉద్యమాల బాట నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖ సహాయ కార్యదర్శి నాగ మునెమ్మ, దేవి, పెంచలమ్మ, నాగమ, వసంత, అరుణమ్మ, శివమ్మ, నాగమణి, అచ్చమ్మ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్ నూతన కార్యవర్గం



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణంలో ని పలురకాల ల్యాబ్ టెక్నీషియన్స్ సీఐటీయు అనుబంధంగా ఏ. పి పారామెడికల్ అసోసియేషన్ సభ్యులు చేరడం జరిగిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. శనవారం స్థానిక యన్జీఓ హెూం నందు పారామెడికల్ అసోషియేషన్ సమావేశం జిల్లా అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా సీఐటీయూ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు ,ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్స్ నుద్దేశించి వారు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్స్ లో శారీరక మానసిక మైన శ్రమ తీవ్రమైనదని, పనిముగించుకుని వెళ్లే రాత్రిపూట పోలీస్ ఇతర సమస్యలు ఎదురయ్యే క్రమంలో వారికి గుర్తింపు కార్డులు,సామాజిక భద్రత కల్పించే భాధ్యత యాజమాన్యాలదే ననితెలిపారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు యస్ . ఓబులమ్మ, కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు యస్ .ఫయాజ్ తో పాటు ల్యాబ్,ఈసీజీ,ఎక్స్ రే,స్కానింగ్,ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్ లతో కూడిన కన్వినింగ్ కమిటీ సీఐటీయూ అనుబంధం గా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

ఘనంగా గుజ్జుల ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జన్మదిన వేడుకలను శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు పల్లం చందు, తిరుపాల్ నాయక్, సలీం, శివాచారి, అరుణ్ కుమార్, మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల పక్షాన అలుపెరుగని పోరాటం చేస్తున్న మహోన్నత వ్యక్తి గుజ్జుల ఈశ్వరయ్య అని కొనియాడారు. నాటి నుండి నేటి వరకు విద్యారంగంలో మార్పుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల అహర్నిశలు కష్టపడి తమ ఆరోగ్యం బాగ లేకపోయినా అనేక రకాల భూ పోరాటాలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన కడప కమ్యూనిస్టు ఎర్ర సూర్యుడు గుజ్జుల ఈశ్వరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల నాయకులు సలీం, శివాచారి, అరుణ్‌కుమార్, సాంబ, శివాజీ, ఎంకేఆర్ జూనియర్ కళాశాల వ్యాయామ అధ్యాపకుడు నాగార్జున, ఆంధ్రప్రదేశ్ ఎరుకుల గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పూజారిరెడ్డి శేఖర, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనగాని గణపతి పంచాయతీ కార్మికులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ అధ్వర్యంలో దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జన్మదినం సందర్భంగా రాయచోటి పట్టణంలో శనివారం యాచకులకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ నాయక్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో యువతకు భగత్ సింగ్ ఆదర్శంగా నిలిచారని, ఈ రోజుల్లో నాలాంటి యువత వేలమంది గుజ్జుల ఈశ్వరయ్య ను ఆదర్శంగా తీసుకొని ఉద్యమాల బాట నడుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు, భారత నాస్తిక సమాజం రాయలసీమ కన్వీనర్ వల్లం తాతయ్య, జాతీయ లంబాడ సంఘం నాయకులు మూడే శంకర్ నాయక్, బహుజన సమాజ్ పార్టీ యుగంధర్, దళిత సేన శ్రీనివాసులు, భారత నాస్తిక సమాజం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, గిరిజన నాయకులు పిలోజి రాజారాం నాయక్ ఎల్లప్ప దేవరాజ్ రమేష్ పాల్గొన్నారు.

బికెఎంయు నూతన మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పుల్లంపేట బికెఎంయు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎర్రతోటి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా ఎస్ అశోక్, ఎన్ నరసమ్మ, కార్యదర్శిగా ఆర్ వెంకట సుబ్బయ్య, సహాయ కార్యదర్శిగా ఎల్ చిరంజీవి, నరసింహులు, కమిటీ సభ్యులుగా ఎస్ పుల్లయ్య, రెడ్డయ్య, మణికంఠ, వేములయ్య, వెంకటలచ్చుమ్మ, రమణయ్య, వెంకటేష్, ఎం కృష్ణవేణి, ఎల్ పుల్లమ్మ, యశ్వంత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేసి హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం సమస్యల పరిష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాలన్నారు.

వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

విశాలాంధ్ర-గాలివీడు: ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతీ ఒక్కరూ సిరస్త్రాణం ధరించాలని ఎస్సై వెంకట శివకుమార్ పేర్కొన్నారు.శనివారం మండలకేంద్రంలోని గుర్రాలమిట్ట వద్ద వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డుప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏవిధంగా ఉపయోగపడుతుందో వాహనదారులకు వివరించారు.వాహనాల్లో ప్రయాణించే వారు వాహన పత్రాలు తప్పకుండా కలిగి వుండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చలానాతో పాటు శిక్షార్హులవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-గాలివీడు: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలని జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి సత్యనారాయణ పేర్కొన్నారు.శనివారం మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.రెడ్డన్న ఆధ్వర్యంలో స్థానిక వైద్య సిబ్బంది సహకారంతో చర్మ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రక్తహీనత,కుష్టి వంటి చర్మవ్యాధులు,సీజనల్ మరియు అంటు వ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.నాగరాజు,వి.నరేంద్ర,వెంకటేశ్వర నాయక్,వైద్య సిబ్బంది జ్యోతి,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఎర్రచందనం నిందితులకు కౌన్సెలింగ్

విశాలాంధ్ర - సుండుపల్లె : గతంలో ఎర్రచందనం కేసులు ఉన్న ముద్దాయిలకు ఎస్ఐ రామకృష్ణ కౌన్సిలింగ్ ఇచ్చారు. శనివారం రాత్రి మండల పరిధి లోని చిన్న గొల్లపల్లిలో ఎర్రచందనంతో అక్రమ రవాణా చేసి జైలు అనుభవించిన పాత నేరస్తులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎర్రచందనం, జోలికి వెళ్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అక్రమ ఎర్రచందనం రవాణాకు పాల్పడినవారికి జైలు తప్పదన్నారు. ఒకసారి ఎర్రచనం కేసులో జైలుకు వెళ్లి వచ్చిన వారికి రెండోసారి దొరికితే పిడి యాక్టు కేసు నమోదు చేస్తారన్నారు. అడవుల్లో నాశనం చేసి ఎర్రచందనం జోలికి వెళ్లొద్దని హెచ్చరించారు.

ఊటుకూరు పంట పొలాలలో జాతీయ పక్షి

విశాలాంధ్ర-రాజంపేట: మండల పరిధిలోని ఊటుకూరులో రవి శేఖర్ రాజు అనే రైతుకు తన పొలంలో శనివారం జాతీయ పక్షి నెమలి కదలని స్థితిలో కనిపించగా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. అటవీ శాఖ సిబ్బంది పంట పొలాల వద్దకు చేరుకుని వయసు పైబడి కదలలేని స్థితిలో ఉన్న నెమలిని ఊటుకూరు యువకులు హరికృష్ణ, అశోక్ ల సహాయంతో అటవీ శాఖ రేంజర్ నారాయణ కు అప్పగించారు. వారు నెమలికి పంచనామా నిర్వహించి చికిత్స నిమిత్తం పశు వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా రేంజర్ నారాయణ మాట్లాడుతూ చికిత్స అనంతరం నెమలిని అటవీ ప్రాంతంలో వదలాలా లేదా జంతుశాలకు తరలించాలా అన్నది ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు అమలు పరచడం జరుగుతుందని తెలియజేశారు.

వార్డు సచివాలయం తొమ్మిది

'విశాలాంధ్ర' వార్తకు స్పందన

విశాలాంధ్ర -రాజంపేట: పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం సమీపంలో ఉన్నటువంటి సచివాలయానికి మున్సిపల్ అధికారులు ఎట్టికేలకు నూతన బోర్డును ఏర్పాటు చేశారు. శనివారం విశాలాంధ్ర దినపత్రికలో ఇది ఏ వార్డు కార్యాలయం అనే కథనం వెలువడింది. ఈ కథనంపై స్పందించిన మున్సిపల్ అధికారులు వెంటనే వార్డు సచివాలయం నెంబర్ 9 అని బోర్డును ఏర్పాటు చేశారు. సచివాలయ పరిధిలో ఉన్నటువంటి స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-కెవిపల్లి: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) వారీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం, కె విపల్లె మండలం, గర్నిమిట్ట (స్థానిక జడ్పీటీసీ గజ్జల శ్రుతి రెడ్డి,గజ్జల శీను రెడ్డి వారి స్వగృహం) నందు కే.వీ. పల్లి మండలం లో 40 సంవత్సరముల వయస్సు దాటిన మహిళలలో సంక్రమించే గర్భకోశ మరియు కాన్సర్ వ్యాధి నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడినది పై వైద్య శిబిరం నందు పింక్ బస్ ద్వారా మహిళా వైద్యుల పర్యవేక్షణలో సుమారు 7 వేల నుండి 10 వేల వరకు ఖర్చు కాగల మహిళల్లో సంక్రమించే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్,నోటి క్యాన్సర్ సంబంధించిన వైద్య పరీక్షలు ను ఉచితము గా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే జీ.వీ. శ్రీనాథ్ రెడ్డి ,ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి కే.వీ. పల్లి మండల, జెడ్పీటీసీ గజ్జల శ్రుతి శీను రెడ్డి మండల కన్వీనర్ వెంకటరమణా రెడ్డి, పీలేరుమాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కడప గిరిధర్ రెడ్డి , గర్నిమిట్ట గ్రామ పంచాయతీ సర్పంచ్ రమణమ్మ తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - రామసముద్రం : మండలంలో ఖాళీగా ఉన్న అంగనవాడి పోస్టులకు అర్హులైన వారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గుండ్లపల్లిలో రెండు అంగన్వాడి కార్యకర్తలు (ఓసీ) అదేవిధంగా నారిగాని పల్లి సహాకురాలు (ఓసీ),అరికెల సహాకురాలు (ఓసీ),ఆర్.కమతం పల్లె సహాకురాలు (బిసీ -ఏ) ఖాళీలు ఉన్నాయన్నారు.దరఖాస్తు చేసుకునే మహిళలు 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు గలవారై ఉండాలన్నారు.ఈనెల 9వ తేదీ నుండి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని,పూర్తి చేసిన దరఖాస్తులను జనవరి 13,2023 సాయంత్రం 5 గంటలలోపు పుంగనూరులోని సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలని ఆమె సూచించారు.మరిన్ని వివరాలకు సిడిపిఓ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు గుర్రంకొండ విద్యార్థులు

విశాలాంధ్ర-గుర్రంకొండ: ఆంధ్రప్రదేశ్ ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు గుర్రంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు విద్యార్థులు ఎస్. సంధ్యారాణి, రేవంత్ కుమార్ రెడ్డిలు ఎంపికైనట్లు పాఠశాల పి.డి. సి. రమేష్ బాబు తెలియజేశారు. పెద్దపంజాణి మండలం నిడి గుంట లో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలో అండర్ 17 లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు వీరిని ఎంపీడీవో, పాఠశాల , పుర ప్రముఖులు యోగేంద్ర, నక్క గోపి, మొదలగువారు అభినందిం చారు. ప్రభుత్వ పాఠశాలలో క్రీడలకు పెద్దపీటనేస్తూ క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో పాల్గొనేటట్లు చేస్తున్న పిడి రమేష్ ను పుర ప్రముఖులు అభినందించారు.

ఘనంగా ఈశ్వరయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గాలివీడు : మండలకేంద్రంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య జన్మదిన వేడుకలను మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం గాలివీడు పట్టణంలో కార్యదర్శి నచ్చు భాస్కర్,సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి సమక్షంలో కటింగ్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులు,కర్షకులు,రైతులు,విద్యార్థులు,ప్రజల పక్షాన అనేక పోరాటాల్లో తనదైన శైలిలో ఉద్యమాల బాటపట్టిన ఉద్యమసారధి,నేటి యువతకు ఆదర్శ నాయకుడు గుజ్జుల ఈశ్వరయ్య అని ఆయన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు గిరి,నాగేంద్ర, దీపక్, శివ, కృష్ణవేణి,శశికళ,పీరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్ ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందజేసిన ట్యాబ్ లపై ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్యాబ్ లను ఉపయోగించే విధానం, వాటి ప్రత్యేకతలు, ప్రాధాన్యత గురించి వివరించారు. ట్యాబ్ లను జాగ్రత్తగా ఉపయోగించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. ట్యాబ్ లను ఉపయోగించి తరగతి గదిలో ఫోటోలు ప్రియరాదన్నారు . నిబంధనలను పాటించని విద్యార్థుల ట్యాబ్ లను స్వాధీనం చేసుకుంటామన్నారు.